# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | మార్చి, 31 2024 | పేజీలు : 05


## మడేళేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి వద్ద గల మడేళేశ్వర స్వామి వారి దేవాలయాన్ని ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, నిజమాబాద్ ఎంపి అభ్యర్థి ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిజమాబాద్ పార్లమెంట్ ఎంపిగా ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి విజయం సాధించాలని కోరుకుంటూ ఎంఎల్ఏ లక్ష్మణ్‌కుమార్ ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి శేష వస్త్రాన్ని , స్వామి వారి ప్రసాదాన్ని జీవన్‌రెడ్డి కి అందజేశారు. అనంతరం పార్లమెంట్ అభ్యర్థిగా ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి మొదటిసారి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తారామణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహారావుతో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ, జిల్లా పౌర సరఫరాల సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 202324 వరి ధాన్యం కొనుగోలుపై వ్యవసాయ, సహకార, ఐకెపి, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైస్ మిల్లర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఏప్రిల్ 1వ తేదీన వరి సాగు చేసిన మండలాలలో మండలానికి 1 చొప్పున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, అనంతరం వరి కోతలు ప్రారంభం అయ్యేలోగా మిగతా కేంద్రాలు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో 37 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వేసవికాలం దృష్ట్యా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, ధాన్యం తూకం జరిగిన వెంటనే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని,ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు ధాన్యం రాకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, వ్యవసాయ, విస్తరణ, సహకార శాఖల అధికారులు, ఐకెపి అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

### డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం..
## జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చుకుందాం..



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నేటి యువతరాన్ని డ్రగ్స్ కు దూరంగా ,చెడు వ్యాసనాలు విడి ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల వైపు యువత ఆకట్టుకునేల తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఇండియా, టీడిఎఫ్ కెనడా సంయుక్తంగా డ్రగ్స్ అవేర్నెస్ కోసం యువతకు క్రికెట్ పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిచడం అభినందనీయం అని జిల్లా ఎస్ పి అన్నారు.యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ సంబందించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712671111 పోన్ ద్వారా తెలియజేయాలని కోరారు. అనంతరం టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు. టిఎస్ఎఏబి డైరెక్టర్ సందీప్ శాండిల్య, సిరిసిల్ల ఎస్ పి అఖిల్ మహాజన్ చొరవతో జిల్లాలో యాంటీడ్రగ్స్ అవగాహన క్రికెట్ టోర్నమెంట్"ను నిర్వహించాడం జరిగిందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ టిడిఎఫ్ ఆరోగ్య సేవ" ఆరోగ్య సేవా ప్రాజెక్ట్‌లో భాగం, ఇది మాదకద్రవ్యాల రహిత తెలంగాణను రూపొందించడానికి కృషి చేస్తుందన్నారు. టిడిఎఫ్ కెనడాకు ప్రాతినిధ్యం వహిస్తున్న విక్రమ్ మాట్లాడారు. క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు వంటి ఆరోగ్యకరమైన, నిర్మాణాత్మక కార్యకలాపాలలో యువత నిమగ్నం చేయడం ద్వారా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. టీడీఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్టా రాజేశ్వర్ రెడ్డి మట్లడుతూ, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు సంస్థ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ పి రాహుల్ రెడ్డి, అధనపు ఎస్పీ చంద్రయ్య,రూరల్ సిఐ సదన్ కుమార్, ఆర్.ఐ యాదగిరి, ఎస్ఐ సుధాకర్, టిడిఎఫ్ యూఎస్ఏ పాస్ట్ ప్రెసిడెంట్ మురళి చింతల్పని, tdf usa board members శ్రీనివాస్ గిలిపిల్లి, tdf ఇండియా జనరల్ సెక్రెటరీ వినీల్, ప్రతినిదులు చందు, చింటు, జిల్లాలోని వివిధ గ్రామాల క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.

### హుజురాబాద్ నియోజకవర్గం
## నుంచి భారీగా వలసలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్, బిజెపి నుంచి భారీగా వలసల పరంపర సాగుతోంది. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితెల ప్రణవ్ ఆద్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో బిజెపి నాయకుడు చెల్పూర్ మాజీ సర్పంచ్ మహేందర్ గౌడ్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో మహేందర్ హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పదవీ బాద్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు కొల్లూరు కిరణ్, దొంత రమేష్, టిపిసిసి ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ మల్లబాబు, బిఆర్‌గౌడ్, దుబాసి బాబు, జంగ అనిల్‌తో పాటు కాంగ్రెస్ నాయకులున్నారు.

**మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి చేరిక**

జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ ఆద్వర్యంలో మంత్రి పొన్నం సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. టిఆర్ఎస్ నుంచి బోగంపాడు మాజీ సర్పంచ్ జిల్లెల్ల తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కళ్లెం సత్యనారాయణ, ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్‌హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సంధర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### ఎన్నికల నోడల్ అధికారులు
## తమకు కేటాయించిన విధులను
## సమర్థవంతంగా చేపట్టాలి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్‌:** ఎన్నికల నోడల్ అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా చేపట్టాలని, రాబోయే ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అశిష్ సంగ్వాన్ ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో,ఎన్నికల సన్నద్ధతపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఇవిఎం ల రవాణాకు అవసరం మేరకు 5 డిజిటి వాహనాలు సిద్ధం చేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూంల వద్ద బందోబస్తుకు ప్రణాళిక తయారు చేయాలన్నారు.అక్రమ నగదు, మద్యం, ప్రలోభాల జప్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని, ఎన్నికల సామాగ్రి సేకరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలకల్పన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.రూట్ మ్యాపులు, డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్ లే అవుట్ల సిద్ధం చేయాలని, పోస్టల్ బ్యాలేట్ల ముద్రణ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్.డి.ఓ.లు రత్నకల్యాణి, కోమల్ పాల్గొన్నారు..

## జై భీమ్ సైనిక దళ్ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షునిగా శీలం వెంకటేష్



ప్రజాపక్షం/ జైపూర్ : జైపూర్ మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన మాజీ మండల ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకుడు శీలం వెంకటేష్‌ను శనివారం రోజున జై భీమ్ సైనిక దళ్ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షునిగా నియామకం చేశారు. ఈ మేరకు జై భీమ్ సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు అద్దంకి దయాకర్ సూచనలతో రాష్ట్ర కన్వీనర్ ఆసాది పురుషోత్తం చేతుల మీదుగా జై భీమ్ సైనిక్ దళ్ చెన్నూరు నియోజకవర్గం అధ్యక్షునిగా నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శీలం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా అధ్యక్షులకు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్‌సి, ఎస్‌టిల అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తానని ముఖ్యంగా మాలల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించుటకు ముందుంటానని తెలియజేశారు. మాల కులాలను ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడానికి జిల్లా నాయకత్వం సూచన మేరకు పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ ఆసాధి పురుషోత్తం, జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల నరేష్, పైడిపల్లి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో మండల అభివృద్ధి కార్యాలయం



ప్రజాపక్షం/జైపూర్ : జైపూర్ మండల కేంద్రంలో ఉన్న మండల అభివృద్ధి కార్యాలయం శిథిలవస్థకు చేరుకుంది. మండల కార్యాలయానికి ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం వందలాది మంది ప్రజలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు రావడం జరుగుతుంది. గత 30 సంవత్సరాల కిందట నిర్మించిన కార్యాలయం నేడు కూలిపోయే దశలో ఉండటంతో ప్రతిరోజు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రాణాలను అరిచేతులు చేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. బిల్డింగ్ స్లాబ్ ఏరియా నుండి మూడు నాలుగు కిలోల బరువు ఉండే పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. పెచ్చులు కింద పడడం వల్ల ఫ్లోరింగ్ ఏర్పాటు చేసిన టైల్స్ పగులుతున్నాయని ఎంపిడిఒ తెలియజేశారు. ప్రజలు ప్రతిరోజు రావడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జైపూర్ మండల కేంద్రంలో ఉన్న సాగర్ రావు కాంప్లెక్స్ లోకి మండల కార్యాలయాన్ని తాత్కాలికంగా మార్చడం జరుగుతుందని అన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు సాగర్ రావు బిల్డింగ్‌కి రావాలని నాయకులకు ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వానికి కొత్త బిల్డింగు కొరకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యాలయంలో ఉన్న బీరువాలను ఇతర సామాగ్రిని రికార్డులను ట్రాక్టర్ ద్వారా సిబ్బందితో కలిసి కార్యాలయానికి పంపుతున్నట్లు తెలియజేశారు.

# నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/జైనూర్: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని జైనూర్ సిఐ అంజయ్య సూచించారు. శనివారం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారితో పాటు ప్రధాన వీధుల గుండా జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్, సిర్పూర్(యు) ఎస్ఐ తిగల మాధవ్, లింగాపూర్ ఎస్ఐ ప్రవీణ్ కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ అంజయ్య గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రజలు, ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అనుమతి లేకుండా నగదు, మద్యం తరలించవద్దని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని కోరారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించేందుకు ఈ కవాతు నిర్వహిస్తున్నామని, ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన ఓటు హక్కు ను వినియోగించుకోవాలని అన్నారు.

## తెలుగు పాఠాలు.. వెలుగు బాటలు



ప్రజాపక్షం/బెల్లంపల్లి: తెలుగు పాఠాలు.. వెలుగు బాటలు అని, జీవితాలకు ఉపయోగపడేవి తెలుగు పాఠాలు అని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎస్. ప్రవీణ్ అన్నారు. శనివారం కళాశాలలో అన్ని గ్రూపుల విద్యార్థులకు తెలుగువెలుగు అనే అంశంపై ప్రత్యేక విస్తరణ ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల చేపడుతున్న వినూత్న, విభిన్న కార్యక్రమాలలో భాగంగా బెస్ట్ ప్రాక్టీస్ కింద ప్రత్యేక అంశాలపై అన్ని గ్రూపుల విద్యార్థులకు ఒకేసారి బోధన చేపట్టే విధంగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం తెలుగు అధ్యాపకులు డాక్టర్ కంబాల మురళీకృష్ణ రిసోర్స్ పర్సన్ తెలుగు పాఠాలపై విద్యార్థులకు, అధ్యాపకులకు విస్తరణ ఉపన్యాసం ఇచ్చారు. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పి.శ్రీలత, ఐక్యూఎసి కోఆర్డినేటర్ ఎస్. శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలలో గల తెలుగు పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలు ప్రతి ఒక్కరి జీవితాలకు ఏ విధంగా ఉపయోగపడతాయో రిసోర్స్ పర్సన్ డాక్టర్ కంబాల మురళీకృష్ణ వివరించారు. బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు వివిధ దశలలో మనుషులు ఎదుర్కొనే సమస్యలు, వాటికి తెలుగు పాఠ్యాంశాల ద్వారా లభించే పరిష్కారాల గురించి తెలిపారు. స్త్రీ, పురుషులు విద్యార్థి దశలో, యవ్వనంలో, వైవాహిక జీవితంలో ఎలా ఉంటున్నారు, ఎలా ఉండాలి అనే విషయాల గురించి క్లుప్తంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతకు అన్ని విధాతా కృషి




జన్నారం/ప్రజా పక్షం : మహిళల సాధికారతకు అన్ని విధాల కృషి చేయడం జరుగుతుందనిమహిళా సాధికారత హబ్ జెండర్ స్పెషలిస్ట్ మౌనిక అన్నారు. మండలంలోని కిష్టాపూర్ అంగన్‌వాడి కేంద్రంలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు సెక్టార్ సమావేశాన్ని శనివారం ఐసిడిఎస్ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫైనాన్సియల్ లిటిరసి, లిప్సిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి భేటీ బచావో భేటీ పడావో పథకం, లింగ వివక్షత, లింగ సమానత్వం, బాల్యవివాహాల నిరోధక చట్టం, సైబర్ క్రైమ్, మహిళ హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100, సీనియర్ సిటిజెన్ హెల్ప్ లైన్ నంబర్ 14567, సైబర్ క్రైమ్ 1930 పోక్సో ఆక్ట్, నేషనల్ ఎమర్జెన్సీ, సుకన్య సమృద్ధియోజనా, మిషన్ వాత్సల్య 112 ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి, మహిళా సాధికారత, మొదలగు హెల్ప్ లైన్ నెంబర్లను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపరవైజర్లు, అంగన్‌వాడి టీచర్లు ఆర్. పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తిలో నిర్దేశిత లక్ష్యాన్ని సాధించడం హర్షణీయం



ప్రజాపక్షం/శ్రీరాంపూర్: బొగ్గు ఉత్పత్తిలో సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను కార్మికులు సాధించడం హర్షనీయమని సింగరేణి ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు అన్నారు. శనివారం మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలలో పర్యటించిన ఆయన గనులను సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ సభ్యులను ఆయా గనుల అధికారులకు పరిచయం చేశారు. అధికారులు, కార్మికులు సమన్వయంతో అన్ని ఏరియాలలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దేగల ప్రవీణ్ కుమార్, బ్రాంచ్ కార్యదర్శి లు నక్క సుమన్, రెడ్డపాక లక్ష్మణ్, అందే వెంకటేష్, అడ్వైజర్ గునిగంటి నర్సింగరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుక్క వాసు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టి శంకరయ్య, మహేందర్, కమల్, వెంకటేష్, ప్రతాప్, రాజకుమార్, తిరుపతి పాల్గొన్నారు.

## చలి వేంద్రం ఏర్పాటు



ప్రజాపక్షం/బోథ్ : వేసవి కాలంలో ప్రయాణికులు వివిధ అవసరాల రిత్యా బయటికి వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు బోథ్ యువకుడు మీర్ ఇర్షాద్ అలీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శనివారం అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేశారు. బోథ్ పట్టణానికి ఇతర ప్రాంతాల వారు కూడా పలు పనుల నిమిత్తం వస్తుందటాదరని వేసవి దృష్ట్యా ప్రజల దాహాన్ని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అయితే చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల బోథ్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్న ఎంఎల్ఎ



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : కాగజ్ నగర్ పట్టణంలో క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిర్పూర్ నియోజకవర్గ ఎంఎల్ఎ డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పాల్గొని మాట్లాడుతూ ఏసు ప్రభువు ప్రపంచానికి శాంతి సందేశం అందించారని తెలిపారు. అలాగే క్రైస్తవ సోదరులకు ముందస్తుగా ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రన్ ఫర్ జీసస్

ప్రజాపక్షం/లక్సెట్టిపెట్ : ఏసుప్రభు పాపుల కొరకు మరణించి తిరికి మూడవ రోజున సమాధి నుండి లేచి లోకానికి శాంతి మార్గాన్ని చూపడం జరుగుతుందని శనివారం క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ఐ పాస్టర్ డేవిడ్ పాల్ గురువులు ప్రార్థన చేసి జీసెస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఈ ర్యాలీ బేతేలు దర్శన ప్రార్థన మందిరం నుండి అంబేడ్కర్ చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ వరకు చేరుకుని తిరిగి చర్చి వరకు సాగింది. ఈ కార్యక్రమంలో యువకు పిల్లలు పెద్దలు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువులు డేవిడ్ పాల్ మాట్లాడుతూ ఏసుప్రభు పాపుల రక్షకుడనని సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రైస్తవులు పాస్టర్లు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు అందుబాటులో పుస్తకాలు



ప్రజాపక్షం/లక్సెట్టిపేట్: పోటీపరిక్షలకు సిద్ధమవుతున్న వారికి పట్టణ లైబ్రరీలో కావాల్సిన పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని లైబ్రేరియన్ రమేష ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా స్త్రీలకు, పురుషులకు వేరు వేరు గదులు ఏర్పాటుతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న యువతీ, యువకులు వినియోగించుకోవాలని కోరారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటలవరకు లైబ్రరీ తెరిచే ఉంటుందని, అవసరమైన పుస్తకాలు అందుబాటులో లేకుంటే అభ్యర్థుల సూచనల మేరకు తీసుకురావడం జరుగుతుందన్నారు.

## ప్రయాణిస్తున్న రైలు నుంచి కిందపడి వ్యక్తి మృతి



ప్రజాపక్షం /సిర్పూర్ టి : కొమురంభీం జిల్లా సిర్పూర్ టి రైల్వే స్టేషన్ చివరన జార్ఖండ్ రాష్ట్రం, గార్వా జిల్లా టినార్ గ్రామానికి చెందిన దిలీప్ కుమార్ సింగ్ శనివారం గుర్తు తెలియని రైలు నుండి పడి మృతి చెందారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ వివరాల ప్రకారం మృతుడు సికింద్రాబాద్ వెళ్లా ప్రమాదవశాత్తు రైలు నుండి పడి మరణించినట్లు పేర్కొన్నారు. సిర్పూర్ టి ప్రభుత్వ ఆసుపత్రి మార్చేరిలో మృతదేహాన్ని భద్రపరిచామన్నారు.

# పోలీస్ అధికారులకు సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** 1989 సంవత్సరంలో పోలీసు శాఖలో చేరి గత 35 సంవత్సరాలు పోలీసు శాఖ లో అమూల్యమైన సేవలు అందించిన ASI వెంకటేశ్వర్ రావు పీసీఆర్ రామగుండం,1983 సంవత్సరం లోపోలీసు శాఖలో చేరి41 సంవత్సరాలు పని చేసిన హెడ్ కానిస్టేబుల్ CH. సత్తయ్య, రామగుండం పిఎస్,1984 సంవత్సరంలోపోలీసు శాఖలో చేరి40 సంవత్సరాలు పని చేసిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పి.అంజయ్య , రామగుండం,1984 సంవత్సరంలో పోలీసు శాఖలో చేరి 34 సంవత్సరాలు పని చేసిన హెడ్ కానిస్టేబుల్ ఎం. డి అజీజ్ బేగ్, బసంత్ నగర్ పిఎస్,ల పదవీవిరమణ సందర్భంగా సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు."పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని అన్నారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి డ్యూటీలు చేసినారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు , ఏఓ సతీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ సంఘము అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ పట్టణంలో 5కె రన్



**ప్రజాపక్షం/కాగజ్ నగర్:** కాగజ్ నగర్ పట్టణంలో ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శనివారం 5కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి హాజరై జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని ఎన్‌టిఆర్ చౌరస్తా నుంచి ఎస్‌పిఎం క్రీడా మైదానం వరకు రన్ కొనసాగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డిఎస్పి కరుణాకర్, తహసీల్దార్ కిరణ్, సిఐ శంకరయ్య, అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియస్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ మురళీధర్ ఎన్నిక

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** ఇండియస్ మెడికల్ అసోసియేషన్ నిర్మల్ శాఖ కార్యవర్గ సమావేశం స్థానిక నిర్మల్ ఐఎంఏ భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన వైద్యులు 202425 సంవత్సరం గాను సంయుక్తంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎనుకున్నారు.ఏకగ్రీవంగా జరిగిన ఈ తీర్మానంలో అధ్యక్షునిగా డాక్టర్ కె.మురళీధర్, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల ప్రమోద్ చంద్రరెడ్డి,కోశాధికారిగా డాక్టర్ ముఖేష్ ఎంపిక జరిగింది. అని సమాచార ప్రతినిధి డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ అప్పాల చక్రధరి,డా. రామకృష్ణ,డా.దామెర రాములు, డాక్టర్,జి.రమేష్,డాక్టర్ సురేష్, డాక్టర్ రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు వారికి అభినందలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/కడెం:** కవ్వాల్ పులుల రక్షిత ప్రాంతంలోని అటవీ అదికారులు,సిబ్బందికి అటవీశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని కడెం మండల కేంద్రంలోని అటవీ రేంజ్ కార్యాలయంలో అటవీ అధికారులకు,సిబ్బందికి ఉచితంగా రక్త పరీక్షలు,బిపి,షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగ ఎఫ్ఆర్ఓ అనిత మాట్లాడుతూ అటవి అధికారులు,సిబ్బందికి ఆరోగ్య రీత్యా ఎటువంటి సమస్యలు ఉండకుండా ఉండేందుకు ముందస్తుగ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అనిత వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓలు సిద్ధార్థ, ప్రకాష్ అటవీ అధికారులు,సిబ్బంది,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీరు లేక గ్రామస్తుల ఇబ్బందులు



**ప్రజాపక్షం/నేరడిగొండ:** వేసవికాలం రాక నెల ముందు నుంచి నీళ్ల కరువాయ వివరాల్లోకి వెళితే నేరడిగొండ మండల కేంద్రంలోని లకంపూర్ జి.గ్రామంలో త్రాగడానికి నీరు లేక గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. తాగడానికే కాదు అసలు నీళ్లు దొరకక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నీరు కూడా అంతంత మాత్రమే రావడం మరింత ఇబ్బందికరంగా మారింది ఇలా ఒక నెల గడుస్తున్న పట్టించుకునే వారు లేక ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయి.నీళ్ల కోసం ఇంట్లో పనులన్నీ వదిలేసి బోర్ బావి వద్ద పడికాపులు కాయాల్సి వస్తుంది.కొన్ని సందర్భాల్లో నిద్రపోయే పరిస్థితి కూడా లేదని గ్రామస్తులు చెబుతున్నారు. అంతే కాకుండా ఉన్న ఒక్క బోరు కూడా ప్రాథమిక పాఠశాల దేనిని ప్రభుత్వపు బోర్ బావి ఒక్కటి కూడా లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కనీసం ఇప్పటికైనా తాగడానికి మిగతా సౌకర్యాలకు నీరు అందే విధంగా చూడాలని అధికారులను ప్రజాప్రతినిధులు గాని గ్రామస్తుల సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు తెలుపుతూ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక మాదిగ అభ్యర్థికే కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇవ్వాలి




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి ఎంపీ స్థానానికి స్థానికుడైన పెర్క శ్యాంకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని తెలంగాణ మాదిగ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు సుంచు మల్లేశం, జిల్లా కో కన్వీనర్ పెర్క బానేష్ కాంగ్రెస్ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ కోసం అంకితభావంతో పని చేసిన శ్యాంను ఎంపీ బరిలో నిలిపితే పెద్దపల్లిలో కాంగ్రెస్ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి అభ్యర్థిగా ప్రకటించిన గడ్డం వంశీ అభ్యర్థిత్వాన్ని నిలిపివేసి మాదిగ సామాజిక వర్గానికి చెందిన శ్యాంకు పోటీ చేసే అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. శ్యాంను అభ్యర్థిగా ప్రకటిస్తే మాదిగ ఐక్య వేదిక ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేసి తన విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కో కన్వీనర్ బొల్లి నందయ్య, నియోజకవర్గ ఇంచార్జి చొప్పదండి మల్లేశం, ఆలిండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు కాంపెల్లి జీవన్, ఇరుగురాల రాజ నర్సయ్య, కాంపెల్లి తిరుపతి,లింగమూర్తి, శ్రీధర్, లింగయ్య, పాల్గొన్నారు.

## రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం చెల్లించాలి



**ప్రజాపక్షం/వేములవాడ :** రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాలు పనిచేస్తున్నాయని టాక్ చైర్మన్ తిరుపతి రెడ్డి అన్నారు. క్వింటాలు ధాన్యానికి 500 బోనస్ ప్రభుత్వం ఇవ్వాలని సమావేశంలో తీర్మానం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ప్రాథమిక సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శనివారం జరిగిన సమావేశంలో తీర్మానం చేసిన అంశాలను అభివృద్ధి పనులను వివరించారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్ నుండే రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం చెల్లించాలని సమావేశంలో తీర్మానం చేసినట్టు చైర్మన్ వెల్లడించారు.

## విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లని అలవర్చుకోవాలి..

**ప్రజాపక్షం/బాసర్:** పట్టణంలోని నాగభూషణం హై స్కూల్‌లో వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కట్టా వేణు గోపాల్ రావు విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలి ఉన్నత మైన లక్ష్యాలను సాధించాలి ఇప్పుడు పరీక్షల సమయం కావున ఒత్తిడి కి గురి కాకుండా పరిక్షలు రాయలి అని వ్యక్తిత్వ వికాసం పై శిక్షన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబు రావు ప్రిన్సిపల్,కట్టా వేణుగోపాల్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 10వ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షకు 7,716 మంది హాజరు

**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి:** 10వ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షకు 7,716 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో శనివారం నిర్వహించిన పదవ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షలో 7,728 మంది విద్యార్థులకు గాను 7,716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.8 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 పరీక్షా కేంద్రాలు, అసిస్టెంట్ కమీషనర్ పరీక్షల విభాగం మూడు పరీక్షా కేంద్రాలను, డిఈఓ. మూడు పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, సాంఘిక శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు, పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, మీడియా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు డి.ఈ.ఓ. మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## అవకాశమిస్తే ఎంపీగా పోటీచేస్తాను..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** అవకాశమిస్తే కరీంనగర్ ఎంపీగా పోటీచేస్తానని మాజీ శాసన సభ్యులు కటుకం మృత్యుంజయం పంతులు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో హైదరాబాద్‌లో కలిశారు.మర్యాద పూర్వకంగా రేవంత్‌రెడ్డిని కలసి శాలువా కప్పి సన్మానించారు.ప్రవీణ్‌రెడ్డికి,లేదా తనకు అవకాశం ఇస్తే ఎంపీ ఎన్నికల్లో బరిలో ఉంటానని చర్చించినట్టుగా తెలిస్తోంది.కరీంనగర్ ఎంపీ సీటుకోసం మూడు ప్రధాన పార్టీలు నిలుస్తున్నాయన్నారు.భారాస నుండి బోయినపల్లి వినోద్‌కుమార్, బీజేపి నుండి బండిసంజయ్ నిలుస్తుండగా తాజాగా తీన్మార్ మల్లన్న కూడా కాంగ్రెస్ పార్టీ నుండి వెలిచల రాజెందర్‌రావ్, టికెట్ కోసం ఆశిస్తున్నట్లుగా విశ్వయనీయంగా తెలుస్తోంది!

## "సైలో" బంకర్ సందర్శించిన సింగరేణి చెర్మన్



**ప్రజాపక్షం/యైటింక్లయిన్ కాలనీ :** సింగరేణి రామగుండం 3వ డివిజన్ ఓసీపి.1 ప్రాజెక్టు సైలో బంకర్ ను శనివారం కంపనీ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ సందర్శించారు. ఉదయం ప్రాజెక్టు కు వచ్చిన ఆయనను డివిజన్ జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర్ రావు సింగరేణి కంపనీ నుండి అత్యధిక స్థాయిలో వ్యాగన్ల ద్వారా రామగుండం ఎన్.టి.పి.సి, ఇతర దూరప్రాంతాలకు బొగ్గు రవాణా చేస్తూ రికార్డులు సృష్టిస్తున్న సైలో బంకర్ ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా పనులు, అందుకు అనుకూలంగా చేపడుతున్న చర్యలు వివరించారు. ఇక సైలో బంకర్ ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా పనులను పరిశీలించిన సిఎండి ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను, రక్షణ చర్యలను విధిగా పాటిస్తూ, భద్రతతో సాధించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సిఎండి బలరామ్ మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాన్ని అధిగమించినందుకు ఏరియా అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఇక సిఎండి వెంట ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్టు ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, సి.హెచ్.పీ.డి.జి.ఎం. కాశీ విశ్వేశ్వర రావు, నాణ్యత అధికారి బి.వి. సత్య నారాయణ, మేనేజర్ ఉదయ్ హరిజన్ తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధర్మారంలో పోలీస్ మీకోసం కార్యక్రమం



**ప్రజాపక్షం/కోనరావుపేట :** నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకమని కోనరావుపేట ఎస్ఐ ఆంజనేయులు అన్నారు. శనివారం కోనరావుపేట మండలం ధర్మారంలో గ్రామ పెద్దలు, యువకులతో ఆంజనేయులు సిసి కెమెరాల ఉపయోగంపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో జరిగే దొంగతనాలు, నేరాలను వెంటనే చేధించడానికి సిసి కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. గ్రామంలో కూడలిలు, వ్యాపార దుకాణాలలో సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని, దీనికి అందరూ ముందుకు రావాలని ఆయన కోరారు. దీనికి గ్రామస్థులు సానుకూలంగా స్పందించారని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, దుకాణదరులు, కుల సంఘం నాయకులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

**ప్రజాపక్షం/రామగిరి :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగాలు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి పోతాయ నీ మంచికి మారుపేరు రిటైర్డ్ ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు అని పలువురు తోటి ఉపాధ్యాయులుప్రధానోపాధ్యాయులు అన్నారు.కమాన్ పూర్ మండల విద్యాధికారి పల్లేపాటి సంపత్ రావు పదవి విరమణ సందర్భంగా శనివారం కమాన్ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఉద్యోగి తన జీవిత కాలంలో పని చేసి విరమణ అనంతరం ప్రశాంత జీవితాన్ని తన కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. తన విధి నిర్వహణ బాధ్యతల్లో విద్యార్థులను ఎందరినో ఉన్నత శిఖరాలకు చేర్చినారన్నారు. ఆయన ఆశయ సాధనలో మేము.. మా ముందు రాబోయే ఉపాధ్యాయులు ముందుకు సాగుదామన్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జి.సరల, రిటైర్డ్ హెచ్ఎం రవీందర్ సారయ్య,రామ్మోహన్ రావు ,సాయి రెడ్డి ,జి సత్యనారాయణ రెడ్డి, రాజేశ్వరరావు, మొగరం సుధాకర్ ,రాంబాబు, సతీష్, రమేష్ ,నఫీజ్ పాష, శంకర్ ,వెంకటస్వామివివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కులవివక్ష, అంటరానితనం నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ఎస్సై మధుసూదన్ రావు పిలుపునిచ్చారు. శనివారం ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముత్తారం ఎస్సై పాల్గొని మాట్లాడారు. సమాజంలోని ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు శ్రీధర్, మదన్ మోహన్,అంబేద్కర్ సంఘ నాయకులు, రెవెన్యూ సిబ్బందితోపాటు అధిక సంఖ్యలో దళిత సంఘ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరు మృతి



**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన ఓగులవేన వీరేశం గౌడ్ (66) సంవత్సరాలు గల వృద్ధుడు గత 15 రోజుల క్రితం రాత్రి 11 గంటల సమయంలో చలి జ్వరంతో బాధపడుతున్న వృద్ధుడు కట్టెల పొయ్యి వద్ద మంట కాగుతుండగా ప్రమాదవశాత్తు మంటల్లో పడగా శరీర భాగం తీవ్రంగా కాలిపోగా హుటాహుటిన వారి బంధువులు వీరేశం గౌడ్ ని కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించి చికిత్స పొందుతున్నారు. అయితే వీరేశం గౌడ్ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మూడు గంటల సమయంలో మరణించినట్లు మృతుని కొడుకు ఓగులవేన ధనుంజయ్ మృతుడి కుమారుడు ఇచ్చిన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు.

## ఏప్రిల్ 4న మండల సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం ముత్తారం :** ఏప్రిల్ 4 తేదీ గురువారం రోజున ముత్తారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ జక్కుల ముత్తయ్య, ఎంపీడీవో లలిత ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ మండల సర్వసభ్య సమావేశానికి ముత్తారం మండల పరిధిలోని ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు శాఖల వారీగా పూర్తి సమాచార నివేదికలతో సకాలంలో హాజరు కావాలని వారు అన్నారు.

## ఇనుము ఎత్తుకెళ్తున్న వారిని పట్టుకున్న గ్రామస్తులు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు మానేరు వాగుపై నిర్మించనున్న బ్రిడ్జి సంబంధించిన ఇనుప రాడ్లను మంథని మున్సిపల్ కి చెందిన ముగ్గురు మహిళలు ఇనుప సామాన్ (రాడ్లు) అక్రమంగా దొంగలించి ఎత్తుకెళ్తున్న వారిని ఓడేడు గ్రామస్తులు బస్టాండ్ ఆవరణంలో ముగ్గురు మహిళలను పట్టుకున్నారు. పట్టుకున్న మహిళల వద్ద నుండి సుమారు 50 నుండి 80 కిలోల వరకు ఉన్న ఇనుప రాడ్లను పట్టుకొని తిరిగి మానేరు ఒడ్డున ఉన్న బ్రిడ్జి వద్ద మహిళలచే ఏదా స్థానంలో రాడ్లను వేపించారు. ఇదే ముగ్గురు మహిళలు చాలాసార్లు ఇనుప రాడ్లను అక్రమంగా సుమారు 5 సార్లు దొంగలించి మంథనికి తరలిస్తున్న వీరు మరోమారు ఇనుప రాడ్లను తరలిస్తుండగా మరోసారి దొరకగా గ్రామస్తులు ఇంకొకసారి మళ్లీ ఓడేడ్ గ్రామానికి వచ్చి మానేరు బ్రిడ్జి వద్దనున్న రాడ్లను దొంగలిస్తే పట్టుకొని పోలీసులకు సమాచారం ఇస్తామని గ్రామస్తులు హెచ్చరించి వదిలేశారు.



## తల్లి నేత్రాలు సజీవం

**ప్రజాపక్షం/ముత్తారం :** మనిషి మరణం శరీరానికే తప్ప నేత్రాలకు కాదని, మరణానంతరం నేత్రాలు మరొకరికి చూపునిస్తాయని నమ్మి..తమ తల్లి నేత్రాలను కుమారులు దానం చేశారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన బర్ల రాజక్క (70) శనివారం అనారోగ్యంతో మరణించారు. సదాశివ ఫౌండేషన్ సెంటర్ కాలనీ కన్వీనర్ కి మృతురాలు రాజక్క బంధువైన ఐల మధు నేత్రదానం గురించి అవగాహన కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా తల్లి మరణించిందన్న దుఃఖాన్ని పక్కన పెట్టిన కుమారులు బర్ల లింగయ్య, సదానందం, కూతురు కనుకక్క తల్లి నేత్రాలు దానం చేసి మరో ఇద్దరికి చూపు ప్రసాదించాలని ఒప్పుకున్నారు. ఈ మేరకు ఎల్విపి ఐ బ్యాంకు టెక్నీషియన్ ఉపేందర్ సాకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంకు కి పంపించడం జరిగింది. ఇద్దరు అందులకు వెలుగులు ప్రసాదించుటకు సహకరించిన కుమారులు లింగయ్య, సదానందం, కూతురు కనుకక్క తో పాటు కుటుంబ సభ్యులను సదాశియా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి భీష్మ చారి, రాష్ట్ర మీడియా కార్యదర్శి వాసు, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, సిఎస్ సి కార్యదర్శి సమ్మయ్య లు కృతజ్ఞతలు తెలిపారు.



## మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా శ్రీధర్‌బాబు నియామకం పట్ల హర్షం

**ప్రజాపక్షం/మంథని:** పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో కమిటి చైర్మన్‌గా రాష్ట్ర ఐటీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నియామకం పట్ల మంథని మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎరుకల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి మంత్రి శ్రీధర్ బాబు కీలక నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో జాతీయ మేనిఫెస్టో కమిటి చైర్మన్‌గా నియమితులైన మంత్రి శ్రీధర్‌బాబు కృషితో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొలువుదీరే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు కృషిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరోమారు మేనీఫెస్టో కమిటి చైర్మన్‌గా నియమించడం పట్ల ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.




## ధ్వజస్తంభ పున ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతం చేయండి

**రామగిరి /ప్రజాపక్షం :** రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గల శ్రీ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ధ్వజస్తంభ పున ప్రతిష్ట కార్యక్రమం ఏప్రిల్ 3 నుండి 5వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహక కమిటీ తెలిపారు. అలాగే పున ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఆలయ కమిటీ వారు ఏర్పాట్లను పూర్తి చేయడం జరుగుతుందనిరామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని 700 సంవత్సరాల పురాతనమైన శ్రీ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయ ధ్వజస్తంభ పున ప్రతిష్ట కార్యక్రమం ఏప్రిల్ 3,4,5 తేదీలలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ధ్వజ స్తంభ నిర్మాణ పనులు మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి , ఎంపీటీసీ కొట్టే సందీప్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక సత్తయ్య ఆధ్వర్యంలో ధ్వజస్తంభ పున: ప్రతిష్టకు సంబంధించిన కార్యక్రమానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. కావున ఏప్రిల్ 3, 4, 5 తేదీలలో జరిగే కార్యక్రమానికి గ్రామస్తులు మరియు చుట్టుపక్కల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయవలసిందిగా కోరారు.



## మండల పంచాయతీ అధికారిపై కలెక్టర్‌కు పిర్యాదు



**ప్రజాపక్షం/కోనరావుపేట:** కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ పౌర మానవ హక్కుల సంస్థ రాజన్న సిరిసిల్ల సిద్దిపేట వరంగల్ జోనల్ సెక్రటరీ నేవూరి రత్నాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేయుటకు దరఖాస్తు చేసుకున్నాడు. సమాచార హక్కు చట్టాన్ని లెక్కచేయకుండా మండల పంచాయితీ అధికారి సమాచార చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ తప్పుడు అసంపూర్ణ సమాచారం ఇచ్చాడని, తన విధుల పట్ల అలసత్వంగా వ్యవహరించాడని రత్నాకర్ శనివారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి పిర్యాదు చేశాడు. సమాచార హక్కు చట్టం ప్రకారం అతనికి పూర్తి సమాచారం అందేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన పిర్యాదులో పేర్కొన్నాడు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్‌సిడి పోర్టల్‌పై శిక్షణ



**ప్రజాపక్షం/కోనరావుపేట:** రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్‌లకు గ్రామాల్లో నిర్వహించే ఎన్సిడి పోర్టల్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వ్యాధులు ఒకరి నుండి మరొకరికి సంక్రమించని వ్యాధులు కలిగిన వ్యక్తుల వివరాలను నమోదు చేసేందుకు ఎన్‌సిడి పోర్టల్ యాప్‌ను ఉపయోగించే విధానాన్ని గూర్చి శనివారం ఏఎన్ఎంలకు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లకు శిక్షణ ఇస్తున్నామని కోనరావుపేట మండల వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల హెల్త్ సూపర్‌వైజర్ శ్రీదేవి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభానికి ప్రమాదకరంగా అల్లుకున్న చెట్లతీగలు



**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభానికి ప్రమాదకరంగా చెట్లతీగలు అల్లుకున్నాయని కాలనీ ప్రజలు శనివారం తెలిపారు. చెట్ల తీగలు స్తంభానికి ఉన్న వైర్ల వరకు ఆనుకొని ఉండడంతో విద్యుత్ సర్క్యూట్ షాక్ తో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రమాదకరంగా ఉన్న తీగలను ప్రమాదం జరగక ముందే చెట్ల తీగలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు




**ప్రజాపక్షం/ ముత్తారం :** పదోతరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. చివరిరోజు నిర్వహించిన సాంఘిక శాస్త్రం పరీక్షకు 227 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 227 మంది హాజరయ్యారు. పదో తరగతి పరీక్షలకు ఒక విద్యార్థి కూడా గైరాజర్ కాకుండా 100% మంది విద్యార్థులు పరీక్షలు రాశారని అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రంను ఫ్లయింగ్ స్క్వాడ్స్, ,కస్టోడియన్ అధికారులు,మంది ఇన్విజిలేటర్లు, సూపరింటెండెంట్లు అధికారులు పర్యవేక్షించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకున్న అధికారులు, సిబ్బందిని విద్యాశాఖ జిల్లా అధికారి, ఎంఈఓ లు అభినందించారు.

# వందశాతం పోలింగ్ నమోదయ్యేలా స్వీప్ కార్యక్రమాలను విస్తృతం చేయాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** వందశాతం పోలింగ్ నమోదయ్యేలా స్వీప్ కార్యక్రమాలను విస్తృతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన స్వీప్ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల్లో వంద శాతం పోలింగ్ నమోదు దిశగా ఓటర్లకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గత ఎన్నికల్లో పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో తగ్గిన పోలింగ్ శాతాన్ని గుర్తించాలన్నారు. ఇంటర్, డిగ్రీ కళాశాలలో ఓటు ఆవశ్యకత తెయజేసేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళా సంఘాలు, సీనియర్ సిటిజన్స్, ఎన్ .జి.ఓలు ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించాలన్నారు. పట్టణంలోని ముఖ్య కూడళ్లు, పారిశ్రామిక వాడలలో కళాజాత బృందాలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాను ప్రదర్శించాలన్నారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి, డి.ఆర్.డి.ఓ. విజయ లక్ష్మి , డి.పి.ఆర్.ఓ విష్ణువర్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, సభ్యులు ఆయాత్, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ పర్యవేక్షకులు పరియల్ భౌమిక్ ల సేవలు మరువలేనివి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** జిల్లా ఖజాన శాఖ అధికారి పి.ప్రభాకర్ రావు,కలెక్టరేట్ పర్యవేక్షకులు పరియల్ భౌమిక్ ల సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ సి.ప్రభాకర్ రావు,జిసెక్షన్ లో సూపరింటెండెంట్ గా పని చేస్తున్న పరిమల్ భౌమిక్ ల పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,విది నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన పలువురి మన్ననలు పొందిన అధికారులు ఆధికారులు ఆదర్శంప్రాయులని అన్నారు. నిబద్ధతతో సమయ పాలన పాటిస్తూ అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించిన ప్రభాకర్ రావు, పరిమల్ భౌమీక్ లు అందరికి ఆదర్శ ప్రాయులని, తోటి ఉద్యోగులలో సత్సంబంధాలను కలిగి ఉంటూ,వృత్తి ధర్మాన్ని నెవవేర్చిన వారికి సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారికి సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు.భవిషత్ లో ఆయురారోగ్యాలతో జీవాంచాలని కోరారు. డి.టి.ఓ డాక్టర్ పీ.ప్రభాకర్ రావు మాట్లాడుతూ నిర్మల్ జిల్లాతో తనకు ఎంతో అనుబంధం ఉందని, కార్యాలయం సిబ్బంది కూడా అన్ని విషయాలలో సహకరిస్తూ ఎంతో తోడ్పాటు అందించారన్నారు.గతం లో పలు ఐ ఏ ఎస్,ఐ పి ఎస్ ల వద్ద తాను పని చేయడం వల్ల క్రమశిక్షణ, నిబద్దత తో పని చేయడం అలవాటయిందన్నారు. ఇన్నాళ్లు తనకు సహకరించిన తన తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు,ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్ తో పాటు రెవెన్యూ సిబ్బంది,ట్రెజరీ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా లక్ష్మి వెంకటేశుని కల్యాణం



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మల్లాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మి వెంకటేశుని కళ్యాణ మహోత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకి సేవలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా హనుమాన్ ఆలయం వరకు ఊరేగింపు చేపట్టగా మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించగా ఏర్పాటు చేసిన మండపంలో గండి హనుమాన్ ఆలయ ప్రధానార్చకులు మాధవచార్యుల కరములచే స్వామివారికి గత స్థాపిత దేవతార్చన నిత్య హోమం నిర్వహించి, కళ్యాణాన్ని ఎంతో కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం తిలకించిన భక్తులకు హనుమాన్ దీక్షా స్వాములకు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం సాయంత్రం వేళా నాగవెల్లి కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజన్న, సభ్యులు తుకారాం, ముస్కేరి రమేష్, నారాయణ, శివరాజం, ఆశన్న, మహేష్, శంకర్, హనుమాన్ దీక్షా స్వాములు, భక్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం లెక్కింపు

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానంలో శనివారం హుండీల ఆదాయ లెక్కింపు జరిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 16 నుండి 30 వరకు 14 రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లుగా ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఈ లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.లు 30,64,396/ నగదు, 57గ్రాముల మిశ్రమ బంగారం, 5కిలోల 200 గ్రాముల మిశ్రమ వెండి, 7విదేశి నోట్లు ఆదాయం వచ్చినట్లు ఈవో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కరీంనగర్ ఏసి ఏ. చంద్రశేఖర్, ధర్మపురి దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యులు ముత్తినేని మల్లేశం, బాదినేని సత్యనారాయణ, రాందేని మొగిలి, దాసరి పురుషోత్తం, ఎదులాపురం మహేందర్, రాపర్తి సాయికిరణ్, స్థంభంకాడి గణేష్, పసుపునూటి శ్రీకాంత్, మాదాసు మల్లేష్, లసెట్టి సుజాత, కొమురెల్లి పవన్ కుమార్, నేదునూరి శ్రీధర్, ఆలయ సూపరింటెండెంట్ డి. కిరణ్, సీనియర్ అసిస్టెంట్ ఎ. శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు నేరేళ్ల శ్రీనివాస్‌చార్యులు, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి జక్కు దేవేందర్, తిరుమల సేవా సంస్థ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన నలుగురు ఏఎస్సైలు




**ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధి:** కరీంనగర్ కమిషనరేట్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తూ పదవీకాలం ముగిసిన నలుగురు ఏఎస్సైలు మొహమ్మద్ నూరొద్దీన్ (స్పెషల్ బ్రాంచ్), మొహమ్మద్ బషీరుద్దీన్ (మానకొండూర్ పోలీస్‌స్టేషన్), సయ్యద్ మొయినుద్దీన్( ఆర్మడ్ రిజర్వు విభాగం), పి.చంద్రారెడ్డి (హుజురాబాద పోలీస్ స్టేషన్) సుదీర్ఘ కాలం పోలీస్ శాఖకు సేవలందించి శనివారం పదవీ విరమణ పొందారు. నంతరం పదవీ విరమణ పొందుతున్న అధికారులకు కమిషనర్ చేతుల మీదుగా పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అడిషినల్ డిసిపి ఎ.లక్ష్మి నారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముని రామయ్య, రిజర్వు ఇన్స్‌పెక్టర్లు శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్), సురేష్(అడ్మిన్), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలో అవినీతి పరిపాలన

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల వేళ రూ.1823 కోట్లు చెల్లించాలంటూ ఆదాయ పన్ను విభాగం నుంచి నోటీసులు రావడంలో బిజెపి కుట్ర దాగి ఉందని కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కీలక సమయంలో తమ పార్టీని ఆర్థికంగా కుంగదీసేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఐటి శాఖను తమపై ప్రయోగించి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలో అవినీతి పరిపాలన కొనసాగుతోందన్నారు, ఎలక్ట్రోరల్ బాండ్స్ రూపంలో వేల కోట్ల రూపాయలు స్వీకరించిన బిజెపి వాటికి బదులుగా క్విడ్‌ప్రోకో పద్దతిలో ఆసంస్థలకు ఏ విధంగా లాభం చేసిందో, ఏ విధంగా ఆయా సంస్థల వ్యక్తులపై ఉన్న కేసులను ఎత్తివేసిందో అన్న వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారు. గర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, నాయకులు చర్ల పద్మ, రహమత్ హుస్సేన్, మునిగంటి అనిల్, శ్రావణ్ నాయక్, అరుణ్ , మోహన్, సంపత్, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, నిహాల్ తదితరులు న్నారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

**ప్రజాపక్షం/హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సమక్షంలో చెల్పూర్ మాజీ సర్పంచ్, బిజెపి నాయకులు మహేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శనివారం రోజున తన స్వంత గూటికి చేరారు. కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లురు కిరణ్, దొంత రమేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కుటుంబాన్ని పరామర్శించిన అరవింద్

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామ బిజెపి బూత్ అధ్యక్షుడు ఆరవెల్లి శేఖర్ ఈ నెల 16వ తేదినా అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నిజామాబాద్ బిజెపి ఎంపి అభ్యర్థి ధర్మపురి అరవింద్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి డా. భోగ శ్రావణీ శనివారం రోజున బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, జగిత్యాల అర్బన్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తుమ్మల గంగారాం, మండల బిజెపి నాయకులు, ధరూర్ గ్రామ బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ కనుమరుగు ఖాయం

**ప్రజాపక్షం/గంగాధర:** పార్లమెంటు ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కెటిఆర్, హరీష్‌రావు నీతిమంతుల్లా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్ల ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఘనత కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీదేనని విమర్శించారు. కెసిఆర్ పాలనలో సొంత ఎమ్మెల్యేలు, ఎంపిలను కలువలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలుచుకుంటే ఒక్కరోజులో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయితుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆఫీసును మూసేసి స్టార్ హోటల్‌గా మార్చుకుంటే మంచిదని కెటిఆర్, హరీష్‌రావుకు సూచించారు.




## ఈద్గా వద్ద వసతులు కల్పించాలి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** ముస్లింల అతిపెద్ద పండుగ రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని మస్జీద్‌లతో పాటు వెంకట్రావ్‌పేట్‌లోని ఈద్గా వద్ద అన్ని వసతులు కల్పించాలని కోరుతూ శనివారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. పండుగ సందర్భంగా మస్జీద్‌ల దగ్గర వీధిలైట్లు ఏర్పాటు చేసి మంచినీటి వసతి కల్పించాలని మస్జిద్ ఖబ్రస్థన్ చుట్టుప్రక్కలచెత్తా చెదారం లేకుండా శుభ్రపరచాలని బ్లీచింగ్ ఫినాయిల్ చల్లించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రంలో మెట్‌పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిలత్‌ఏ ఇస్లామియా కమిటీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాష , ఈద్గా అధ్యక్షులు మహమ్మద్ షకీల్ ఈద్గా కమిటీ ఉపాధ్యక్షులు షేక్ సాజిద్ మహమ్మద్ యూసుప్, బాబుఖాన్, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఓఆర్ఎస్ పానీయాల పంపిణీ

**ప్రజాపక్షం/కోరుట్ల:** సంస్కృతి సేవా సమితి వెల్ఫేర్ సోసైటీ జగిత్యాల జిల్లా కోరుట్ల ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని వారికి ఓఆర్ఎస్ పానీయాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీపతి విశ్వ సాయితేజ, గౌరవ సలహాదారులు ఎండీ అమేర్, జిల్లా మణిరాజ్, శ్రీపతి హర్షిత్, రవి, శిరీష్, రాహుల్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు

